దళితబంధు సొమ్మును అందజేయాలి

డిప్యూటీ సీఎం మల్లు భట్టికి వినతిపత్రం అందజేస్తున్న గొల్లమందల శ్రీను

మధిర రూరల్, జనవరి 4: దళితబంధు పథకంలబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన మిగిలిన సొమ్మును అందజేయాలని మండలంలోని రొంపిమల్ల గ్రామానికి చెందిన గొల్లమందల శ్రీను గురువారం ప్రగతి భవన్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. సిరిపురం లింక్ రోడ్డు నుంచి రామచంద్రపురం వరకు ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మంత్రి తుమ్మలకు ప్రజాపంథా నాయకుల వినతి

మంత్రి తుమ్మలకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు

కొణిజర్ల, జనవరి 4: రామనర్సయ్యనగర్, ఎల్లన్ననగర్, గుబ్బగుర్తి, సాలెబంజర, క్రాంతినగర్, జంపాలనగర్, విక్రమ్‌నగర్, తీగలబంజర, మల్లుపల్లి గ్రామాల్లో వరి, మొక్కజొన్న, మిర్చి పంటలకు నీళ్లు ఇవ్వాలని, కరెంట్ సౌకర్యం కల్పించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, తడికమళ్ల సీతారాములు, వై.పుల్లయ్య, కంకణాల అర్జునరావు, ఆవుల అశోక్, రామయ్య, గోగుల సోములు, గడ్డం లక్ష్మయ్య, నునావత్ శ్రీను పాల్గొన్నారు.

పామాయిల్ ఫ్యాక్టరీని పరిశీలించిన తుమ్మల

కొణిజర్ల, జనవరి 4 : అంజనాపురం గ్రామసమీపంలో నూతనంగా నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ గురువారం సందర్శించారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి రైతుల నుంచి స్వీకరించిన భూమికి సంబంధించి నష్టపరిహారం విషయంలో రైతాంగంతో కొంత వివాదం నెలకొనడంతో రైతులతో ముచ్చటించారు. పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలు సృష్టించవద్దని ఆయన రైతాంగానికి సూచించారు. కార్యక్రమంలో నాయకులు బొర్రా రాజశేఖర్, గోసు మధు, సూతకాని జైపాల్, వడ్డే నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

కిరాయి ఇంట్లో ఉన్నా గృహజ్యోతి పథకం: కలెక్టర్

మామిళ్లగూడెం, జనవరి 4: ప్రజా పాలనలో భాగంగా గృహజ్యోతి పథకానికి అద్దె ఇంట్లో ఉన్నా పథకం వర్తిస్తుందని కలెక్టర్ వీపీ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. కిరాయి ఇంట్లో ఉంటున్న వారు, కిరాయి ఇంటి కరెంట్ మీటర్ సర్వీస్ నెంబర్, ఇంటి యజమాని పేరున ఉన్నాగాని దరఖాస్తుల్లో పొందుపర్చాలని తెలిపారు. గృహజ్యోతి పథకానికి సంబంధించి, ఎటువంటి సందేహాలున్న ప్రజాపాలన కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ సిబ్బందిని సంప్రదించాలన్నారు.

ఆరు రోజుల్లో 3.30 లక్షల దరఖాస్తులు

మామిళ్లగూడెం, జనవరి 4: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామసభల్లో ఆరో రోజు 61,691 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ వీపీ గౌతమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో ఆరు రోజుల్లో 3,30,414 దరఖాస్తులు స్వీకరించామని పేర్కొన్నారు.

నేటి గ్రామ సభలు ఇవే

ప్రజాపాలన ఏడో రోజు శుక్రవారం జిల్లాలో 21 మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలోని 96 ప్రదేశాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మండల, గ్రామ, మున్సిపాలిటీలలో గ్రామ సభల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో ఆరుగురు డిబార్

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 4: ఖమ్మం జిల్లాలో గురువారం జరిగిన డిగ్రీ పరీక్షల్లో ఆరుగురు విద్యార్థులు కాపీయింగ్‌కి పాల్పడగా డిబార్ చేసినట్లు కేయూ పరీక్షల కంట్రోలర్ మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం: కలెక్టర్

ఖమ్మం రూరల్: జలగంనగర్‌లో దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్, తల్లాడ: మల్లవరంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్, సత్తుపల్లి రూరల్: దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న ఆర్డీవో అశోక్‌చక్రవర్తి

ఖమ్మం రూరల్, జనవరి 4: ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తామని కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. గురువారం మండలంలోని జలగంనగర్, ఏదులాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ప్రజాపాలనకు వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న ప్రజలతో మాట్లాడారు. ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, తిరస్కరించడానికి వీలు లేదన్నారు. కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో అప్పారావు, డీఈవో కారి సోమశేఖరశర్మ, జిల్లా ఉపాధి కల్పనాధికారి కే శ్రీరాం, ఎంపీడీవో రవిందర్‌రెడ్డి, తహసీల్దార్ పీవీ రామకృష్ణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఇబ్బందులు లేకుండా దరఖాస్తులు స్వీకరించాలి

కొణిజర్ల, జనవరి4: ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తులు స్వీకరించాలని జడ్పీ సీఈవో వింజం అప్పారావు, అడిషనల్ కలెక్టర్ మయాంక్‌సింగ్ అధికారులకు సూచించారు. తుమ్మలపల్లి, కొండవనమాల గ్రామాల్లో జరిగిన గ్రామసభలను వారు పరిశీలించి మాట్లాడారు.

ప్రజాపాలనను పరిశీలించిన ఆర్డీవో

ముదిగొండ, జనవరి 4: మండలంలోని గోకినేపల్లిలో ప్రజాపాలనను గురువారం ఖమ్మం ఆర్డీవో గణేశ్ పరిశీలించి సిబ్బంది, దరఖాస్తుదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులు అందరికీ అందేలా చూడాలని, దరఖాస్తులను ఎవరూ కొనుగోలు చేయవద్దని, ప్రతి దరఖాస్తుపై నెంబర్ వేసి ఇంటింటికెళ్లి అందించాలన్నారు. వల్లభి, వెంకటాపురం, గోకినేపల్లి గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించారు.

అర్హులందరి దరఖాస్తులు స్వీకరించాలి

తల్లాడ, జనవరి 4 : ప్రజాపాలన దరఖాస్తులను ప్రజలకు ఇబ్బంది లేకుండా స్వీకరించాలని అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. మల్లారం, రేజర్ల, పినపాక గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలను ఆయన పర్యవేక్షించారు. సర్పంచ్‌లు దుగ్గిదేవర సామ్రాజ్యం, తేలపుట్ల స్వరాజ్యం, కొమ్మినేని ప్రభాకర్‌రావు, ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి, తహసీల్దార్ రవికుమార్ పాల్గొన్నారు.

వేంసూరు: దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రాగమయి; కారేపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

సత్తుపల్లిరూరల్, జనవరి 4: ప్రజాపాలన కార్యక్రమం ద్వారా గ్రామసభలో దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారుల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఆర్డీవో అశోక్‌చక్రవర్తి అన్నారు. గన్నారం, సిద్దారం, గౌరీగూడెం, బేతుపల్లి గ్రామాల్లో గురువారం జరిగిన గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. ఆయన వెంట తహసీల్దార్ యోగేశ్వరరావు, జడ్పీటీసీ కూసంపూడి రామారావు, ఏపీవో బాబురావు, ఎంపీపీ దొడ్డా హైమావతి, సర్పంచ్ మండేపాటి శ్రీనివాసరెడ్డి, కాకాలపాటి శ్రీనివాసరావు ఉన్నారు.

చింతకానిలో..

చింతకాని, జనవరి 4: ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా దరఖాస్తులు స్వీకరించాలని ఖమ్మం ఆర్డీవో గణేశ్ అన్నారు. మండలంలోని 4గ్రామాల్లో గురువారం జరిగిన గ్రామసభల్లో మొత్తం 3,649 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో తేళ్లూరి శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎస్ రమేశ్, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ తెలిపారు. పాతర్లపాడు, ప్రొద్దుటూరు, గాంధీనగర్, నాగిలిగొండ గ్రామాలను ఆర్డీవో సందర్శించి అధికారులకు సూచనలు చేశారు.

కూసుమంచి మండలంలో..

కూసుమంచి, జనవరి 4: అభయహస్తం ప్రజాపాలన గ్రామ సభల్లో 80 నుంచి 95 శాతం మంది దరఖాస్తులు అందజేస్తున్నారని ఎంపీడీవో ఆర్ రమాదేవి తెలిపారు. మండలంలోని ఈశ్వరమాధారం, మంగలితండాలో గురువారం గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరించారు. లోక్యాతండా, అగ్రహారం గ్రామసభల్లో తహసీల్దార్ సంపత్‌కుమార్, జీళ్లచెరువులో ఎంపీవో రాచందర్‌రావు, ఏవో వాణి దరఖాస్తులు స్వీకరించారు. సూర్యానారాయణ రెడ్డి, కొండా సత్యం, వలీయుద్దీన్, సుజన్, రంజిత్‌రెడ్డి, సత్యవర్ధన్ రాజు పాల్గొన్నారు.

ప్రజాపాలన సభలను సద్వినియోగం చేసుకోండి

రఘునాథపాలెం, జనవరి 4: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన సభలను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పంగిడి గ్రామంలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభను ఆయన పర్యవేక్షించారు.

తిరుమలాపాలెం మండలంలో..

తిరుమలాయపాలెం, జనవరి 4: మండలంలోని సుబ్లేడు, మేడిదపల్లి, రఘునాథపాలెం, దమ్మాయిగూడెం, సుద్దవాగుతండా ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీవో రాజేశ్వరీ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మధిర మండలంలో..

మధిర, జనవరి 4: ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీలకు సంబంధించి అర్హులైన పేదల నుంచి ఒకే దరఖాస్తు స్వీకరిస్తున్నామని తహసీల్దార్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. 18వ వార్డులో కౌన్సిలర్ రజినికి దరఖాస్తులు అందజేశారు.

ఎర్రుపాలెం మండలంలో..

ఎర్రుపాలెం, జనవరి 4: మండలంలోని శఖునవీడు, వెంకటాపురం, ఇనగాలి, బుచ్చిరెడ్డిపాలెం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు వేణుమనోహర్, ఉషాశారద, శ్రీనివాసరావు, విజయభాస్కర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బొగ్గుల లక్ష్మీ, యరమల రేణుక, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి, జనవరి 4: పెనుబల్లి రైతువేదికలో చేపట్టిన గ్రామసభను ఆర్డీవో చక్రవర్తి పరిశీలించారు. గ్రామసభలకు వచ్చే ప్రతిఒక్కరికీ దరఖాస్తులు స్వీకరించాలని, ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలన్నారు.

గొల్లపూడి గ్రామంలో..

వైరారూరల్, జనవరి 4: మండలంలోని గొల్లపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు దారులు అధికారులకు అభయహస్తం దరఖాస్తులను అందజేశారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

11, 12వ వార్డులో..

వైరాటౌన్, జనవరి 4: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, అధికారులకు అందజేశారు. స్పెషలాఫీసర్ కస్తాల సత్యానారాయణ, మున్సిపల్ కమిషనర్ డీ కరుణాకర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ దారెల్లి పవిత్ర, ఎంఈవో వెంకటేశ్వ ర్లు, డిప్యూటీ తహసీల్దార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలనే లక్ష్యం: ఎమ్మెల్యే రాగమయి

వేంసూరు, జనవరి 4: ప్రజల వద్దకే పాలన లక్ష్యంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. కందుకూరు, అమ్మపాలెం గ్రామాల్లో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో రంజిత్‌కుమార్, ప్రత్యేక అధికారి హుస్సేన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు : ఎమ్మెల్యే

కారేపల్లి, జనవరి 4: అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఆరు గ్యారెంటీల్లోని ప్రభుత్వ పథకాలు మంజూరవుతాయని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఎర్రబోడు, విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గురువారం జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. కొత్తతండాలో అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, పాటిమీదగుంపులో డీఆర్‌డీవో పీడీ విద్యాచందన, గుంపెళ్లగూడెంలో ప్రత్యేకాధికారి అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ముదిగొండ: దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీవో, వైరా రూరల్: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు, మధిరలో తహసీల్దార్, ప్రజాప్రతినిధులు, వైరా టౌన్: దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపాల్ చైర్మన్ జైపాల్, చింతకాని: పాతర్లపాడులో ఆర్డీవో జీ గణేష్

నేడు ప్రశాంతి హాస్పిటల్ నూతన భవనం ప్రారంభం

మాట్లాడుతున్న డాక్టర్ కేసోజు భరత్‌బాబు

ఖమ్మం సిటీ, జనవరి 4: ఖమ్మంలోని ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నెహ్రూనగర్‌లో నూతన భవనంలోకి మార్చుతున్నట్లు ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ కేసోజు భరత్‌బాబు తెలిపారు. ఆసుపత్రిలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నూతన భవనాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి జిల్లాతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో తాము ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నెలకొల్పినట్లు చెప్పారు. నూతన భవన ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ తాతా మధు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్, మేయర్, డీఎంహెచ్‌వో తదితరులు హాజరు కానున్నట్లు చెప్పారు. సమావేశంలో ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్

ఖమ్మం రూరల్, జనవరి 4: పాఠశాల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. మండలంలోని ఏదులాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మన ఊరు-మనబడి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. టాయ్‌లెట్ బ్లాకుల మిగులు పనులను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్ పనులను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో అప్పారావు, డీఈవో సోమశేఖరశర్మ, జిల్లా ఉపాధి కల్పనాధికారి కే శ్రీరాం, ఎంపీడీవో రవిందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

రేపటిలోగా 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

పెనుబల్లి, జనవరి 4: మండలంలోని అటవిమల్లెల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి 5వ తరగతి ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు శనివారం లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

మహారాజశ్రీ గౌరవ SPL JMFC PROB & EXCISE COURT
ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ఖమ్మం
O.S.No. 1107 of 2021

పిటిషన్
1) నేందిగామ అనురాధ
2) నందిగామ సౌమ్య
3) నందిగామ సత్య జగదీష్
4) నందిగామ యశోదమ్మ ...వాదులు
మరియు
1) నందిగామ భార్గవి
2) ఇట్టి విషయము ఎవరికి సంబంధించినచో వారికి ...ప్రతివాదులు టు...

నందిగామ భార్గవి, తండ్రి: లేటు వెంకటరమణ, వయస్సు: 25 సం॥లు, వృత్తి: విద్యార్థి, నివాసం: ఇ.నెం. 3-5-184/1, పంపింగ్‌వెల్ రోడ్డు, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా ...ప్రతివాది నెం. 1

నోటీసు

పైన తెలిపిన వాదులు "Declaration" దావా O.S.No. 1107/2021 గౌరవ SPL JMFC Prob & Excuse Court, ఖమ్మం కోర్టు నందు ప్రతివాదులు అయిన మీ పై దాఖలు చేసియున్నారు. అట్టి దావాలో ఎవరికైనా అభ్యంతరములు ఉన్న వారి హాజరు కొరకు ది. 11-01-2024 న వాయిదా కలదు. ఆ రోజు మీరు స్వయముగా కానీ లేక మీ న్యాయవాది గారి ద్వారా కాని జవాబు తెలియజేయుటకు పైన తెలిపిన న్యాయస్థానం యందు ఉ॥ 10:30 ని॥లకు హాజరు కాగలరు. లేనియెడల మీ పరోక్షములో తీర్పు ఇవ్వబడును అని తెలియజేయటమైనది.

//కోర్టు వారి అనుమతితో//

జి. మోజెస్ క్రిష్టఫర్, న్యాయవాది/నోటరి
ఆవుల అనూరాధ, ఇం.నెం. 15-11-193/301
ఓంసాయి బృందావనం, వి.డి.ఓస్ కాలనీ, ఖమ్మం. సెల్: 9849128958

'ప్రజాపాలనలో ప్రొటోకాల్ పాటించరా'

సత్తుపల్లిటౌన్, జనవరి 4 : మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామసభలు నిర్వహిస్తూ తమను అధికారులు అవమానపరుస్తున్నారని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ రోడ్డుపై బైఠాయించారు. గురువారం మున్సిపాలిటీలోని 17వ వార్డులో జరిగిన ప్రజాపాలన కార్యక్రమానికి కౌన్సిలర్ వేములపల్లి పుష్పలత, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్‌కు సమాచారం ఇవ్వకుండా గ్రామ సభ నిర్వహించారని అధికారులపై మండిపడ్డారు. కార్యక్రమంలో వేములపల్లి మధు, అద్దంకి అనిల్, మేకల నరసింహారావు, రాజ్‌కుమార్, కోనేరు నాని, షేక్ చాంద్ పాషా, మరికంటి శ్రీను, పర్వతనేని వేణు, తదితరులు ఉన్నారు.

పైడిపల్లి అరుణ మృతికి పువ్వాడ సంతాపం

ఖమ్మం/బోనకల్లు, జనవరి 4: ఖమ్మం బీఆర్ఎస్ నాయకుడు పైడిపల్లి సత్యనారాయణ మాతృమూర్తి అరుణ మరణం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం తెలిపారు. బోనకల్ మండలం కలకోట గ్రామంలో జరిగిన సంతాప కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గురువారంపాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి పువ్వాడ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడికి ప్రార్థించారు. నివాళి అర్పించిన వారిలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ నాగండ్ల కోటి, భీరెడ్డి నాగచంద్రా రెడ్డి, యువజన నాయకుడు దేవభక్తుని కిషోర్ బాబు, గొల్లపూడి హరికృష్ణ, చావా హనుమంత్ రావు, సిరిపురపు సుదర్శన్, మోరంపుడి సాయి, రాము తదితరులు ఉన్నారు.

సీతామహాలక్ష్మికి సంతాపం

ఖమ్మం, జనవరి 4: నగరంలోని మామిళ్లగూడేనికి చెందిన కప్పగంతు సీతామహా లక్ష్మి(82) మృతిచెందారు. మృతదేహాన్ని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సందర్శించి నివాళి అర్పించారు. ఆమె కుమారులు రామకృష్ణ, వేణుగోపాల్, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

'పాలెం' మండలంలో పలువురికి పరామర్శ

రఘునాథపాలెం, జనవరి 4: మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం మండలంలో పర్యటించారు. ఇటీవల శస్త్ర చికిత్స చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న వేపకుంట్ల గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ కుర్రా భాస్కర్‌రావును పరామర్శించారు. అనంతరం పువ్వాడ ఉదయ్ నగర్ సర్పంచ్ కాంపాటి లలిత మాతృమూర్తి ఎల్లమ్మ (85) ఇటీవలె మృతిచెందింది. గురువారం సర్పంచ్ ఇంటికి వెళ్లి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

बैंक ऑफ़ इंडिया
ank of India BOI
Relationship beyond banking

Address : H.No. 10-2-114, Opp Pavilion Grounds, Dist Khammam, Telangana,
Pin Code : 507001, Email ID : Khammam.Hyderabad@bankofindia.co.in

తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు / ఆర్టికల్స్ వేలం కోసం నోటీసు

కింది బంగారు రుణం తీసుకున్నవారు, వారి చట్టపరమైన వారసులు, బంగారు ఆభరణాలు / ఆర్టికల్స్ వ్యాపారంలో నిమగ్నమైన ఉన్న వ్యక్తులు మరియు సాధారణ ప్రజలకు బ్యాంక్ పదేపదే రిమైండ్‌లు / నోటీస్‌లు పంపినప్పటికి, కింది రుణగ్రహీతలు తమ బకాయిలను తిరిగి చెల్లించడం లేదని దీని ద్వారా దృష్టికి తీసుకురాబడింది బ్యాంకు.

వారు తమ బకాయిలన్నింటినీ వారి సంబంధిత గోల్డ్‌లోన్ ఖాతాలలో (నవీనమైన వడ్డీ మరియు అన్ని ఖర్చులు ఛార్జీలు / ఖర్చులతో సహా) జమ చేయడానికి పడిపోతే, వారి తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు / ఆర్టికల్‌లు బ్రాంచ్‌లో బహిరంగ వేలానికి ఉంచబడతాయని దీని ద్వారా నోటీసు ప్రచురించబడింది. ప్రాంగణంలో దీని కోసం, సంబంధిత రుణ గ్రహీతలకు కలిగే నష్టానికి బ్యాంకు ఎటువంటి సౌలభ్యం వహించదు మరియు ఈ విషయంలో రుణ గ్రహీతల నుండి ఎటువంటి ఆరోపణలు లేదా ప్రాతినిధ్యాలు స్వీకరించబడవు.

బిడ్డింగ్‌లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న వ్యక్తులు 19-01-20024 లేదా అంతకు ముందు 19-01-2024 సాయంత్రం 5.00 గంటల వరకు సంపాదనదారుల సొమ్మును ఆర్జించేవారి సొమ్ముకు రూ.500/- (రూ.ఐదు వందలు మాత్రమే) డిపాజిట్ చేయాలి. 48 గంటలలోపు పూర్తి మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయగలరు. లేని పక్షంలో బ్యాంకులో జమ చేసిన వారి డబ్బు జప్తుచేయబడుతుంది. వేలంపాటను రద్దు చేసే హక్కు బ్యాంకుకు ఉంది, అలా వచ్చిన బిడ్డింగ్ ధర తక్కువగా లేదా సరిపోకపోతే. ఇంకా, అవసరమైతే, పైన పేర్కొన్న వేలం తేదీ, సమయం లేదా స్థలాన్ని మార్చడానికి లేదా దానిపై ఎటువంటి కారణాలను పేర్కొనకుండా రద్దు ఏసే హక్కును బ్యాంక్ కలిగి ఉంది.

ఖాతా సంఖ్య	రుణగ్రహీత పేరు	స్థూల బరువు బంగారు ఆభరణాలు	బంగారు ఆభరణాల నికర బరువు	స్టాండింగ్ మొత్తం	అవుట్ రిజర్వ్ ధర
565077610 009690	జూపాటి వెంకటేష్	20.4	18.3	రూ.85,689/- + వర్తించే వడ్డీ + ఇతర ఛార్జీలు	రూ. 1,00,000/-
565077610 001324	ఎనిక వెంకటేశ్వర్లు	10.8	8.8	రూ.33,487/- + వర్తించే వడ్డీ + ఇతర ఛార్జీలు	రూ.50,000/-

సీనియర్ బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖమ్మం బ్రాంచ్

వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో రైతుల నిరసన

వైరాటౌన్, జనవరి 4: వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమశాతం సంచులు కొరత పేరుతో ధాన్యం కాంటాలు వేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, మార్కెట్‌యార్డ్‌లో రైతులు గురువారం నిరసన చేపట్టారు. వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మార్కెట్‌యార్డ్‌లో ధాన్యం పోసి 15 రోజులు గడుస్తున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కొంతమంది రైతులు తెచ్చిన ధాన్యాన్ని కాంటాలు వేసి వెంటనే లారీలను ఎత్తుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌యార్డ్ మొత్తం ధాన్యంతో నిండిపోయిందని వర్షం వస్తే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. పోలీసులు అధికారులతో మాట్లాడి రైతుల నిరసన విరమించారు.

కందుకూరు పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే రాగమయి

వేంసూరు, జనవరి 4: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం కందుకూరు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే మట్టా రాగమయి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించా రు. ఉపాధ్యాయులు బోధిస్తు న్న బోధనను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మంచిగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మం చి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. హెచ్ఎం బొంతు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను సత్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నరుకుళ్ల కుటుంబానికి సండ్ర పరామర్శ

సత్తుపల్లిటౌన్, జనవరి 4 : పట్టణంలోని హనుమాన్ నగర్‌కు చెందిన నరుకుళ్ల చిట్టెమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం వారి ఇంటికి వెళ్లి చిట్టెమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట నాయకులు కొత్తూరు ఉమామహేశ్వరరావు, కూసంపూడి మహేశ్, తేలపురెడ్డి హరికృష్ణారెడ్డి, యాగంటి శ్రీనివాసరావు, నరుకుళ్ల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

చిన్నకోరుకోండి పంచాయతీలో..

కల్లూరు, జనవరి 4 : చిన్నకోరుకోండి పంచాయతీలోని దారికబంజర తదితర గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి ఇళ్లకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెళ్లి ఆయన చిత్రపటాలవద్ద నివాళి అర్పించారు. అనంతరం ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, సర్పంచ్ నామా రాధమ్మ, ఎంపీటీసీ జిల్లెల్ల మార్తమ్మ, పెడకంటి రామకృష్ణ, కనకారావు, కొరకొప్పు ప్రసాద్, శీలం సత్యనారాయణరెడ్డి, మోదుగు వీరయ్య తదితరులు ఉన్నారు.

కోటేశ్వరరావుకు మదన్‌లాల్ నివాళి

కొణిజర్ల, జనవరి 4: తీగలబంజర గ్రామంలో సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు ముత్తనబోయిన కోటేశ్వరరావు సంస్మరణసభను గురువారం ఆ పార్టీ సబ్‌డివిజన్ కార్యదర్శి ఖాసిం అధ్యక్షతన నిర్వహించారు. మాజీఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్, సీపీఐ నాయకులు యర్రా బాబు, బొంతు రాంబాబు, తిర్మల్ తదితరులు కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి ఆయన సేవలను కొనియాడారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

* I, MOHAMMED AISHA BANU CHANGED MY NAME AS MOHAMMED AISHA BANO, W/o. MOHAMMED GAFFAR, R/o. H.NO. 39-1-76, Q.NO:BF-148, IM COLONY, KTPS, PALONCHA - 507115, BK.DIST. KMM

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

FLAT FOR SALE

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.

NT-319403-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616